
## వర్చువల్‌గా కమర్షియల్ కోల్ మైన్ వేలంలో పాల్గొన్న బొగ్గు, గనుల శాఖా మంత్రి జి. కిషన్ రెడ్డి



**మంచిర్యాల,29, అక్టోబర్ ( ప్రజా జ్యోతి ):** వర్చువల్‌గా కమర్షియల్ కోల్ మైన్ వేలం లో పాల్గొన్న బొగ్గు, గనుల శాఖా మంత్రి జి. కిషన్ రెడ్డి వర్చువల్‌గా కమర్షియల్ కోల్ మైన్ వేలం 14వ విడత,కోయిలా శక్తి డ్యాష్‌బోర్డ్ మరియు క్లాంప్ పోర్టల్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ పాల్గొన్నారు.


ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 30-10-2025 | పేజీలు: 14


రైతన్నను ముంచిన 'మొంథా' బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాన్ రైతన్నలను నిండా ముంచింది. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షం పడగా, వరి, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం ఉదయం 8.30 గంటల వరకు ఆదిలాబాద్ జిల్లాలో 2.7, మంచిర్యాల జిల్లాలో 2.3, నిర్మల్‌లో 1.9, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో 1.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.



# కుండపోత

## రైతన్నను ముంచిన 'మొంథా'

## తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలు

## అన్నదాతలకు తీవ్ర నష్టం





**మంచిర్యాల ,28,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాన్ రైతన్నలను నిండా ముంచింది. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షం పడగా, వరి, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం ఉదయం 8.30 గంటల వరకు ఆదిలాబాద్ జిల్లాలో 2.7, మంచిర్యాల జిల్లాలో 2.3, నిర్మల్‌లో 1.9, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో 1.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాగా, మంగళవారం అర్ధరాత్రి నుంచే ఈదురు గాలులు మొదలుకాగా, బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా ముసురుపడుతూనే ఉన్నది. చెన్నూర్ పట్టణంలోని రోడ్లపై వరద ప్రవహించింది. మందమర్రి మండలం సారంగపల్లి, వేమనపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వరి చేతికందకుండా పోయింది. నాగారం-మంగెనపల్లి మధ్యనున్న మట్టి రోడ్డు వర్షానికి బురదమయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇక జిల్లెడలో పత్తి రంగు మారి నేలరాలిపోతున్నది.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**జైపూర్: అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** రక్త దానం చేయడం ప్రాణ దానంతో సమానం అని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ అన్నారు,అమరవీరుల త్యాగాలకు నివాళిగా జైపూర్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో ఇందారంలోని ఫంక్షన్ హల్ లో మెగా రక్తదాన శిబిరం. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి అంబర్ కిషోర్ ఝా హాజరయ్యారు, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., తో కలిసి ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ చేసేటువంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు, యువత సహకరించినప్పుడు పోలీస్ వారి ఉత్సాహం, విశ్వాసం రెట్టింపు అవుతుంది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని



మారుమూల ప్రాంతంలను పోలీస్ వారు సందర్శించడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం ఒక పోలీస్ శాఖ తోనే సాధ్యం అవుతుంది అన్నారు. ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని దేశ రాష్ట్ర అభివృద్ధిలో, సామాజిక సామరస్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంఘవిద్రోక శక్తులు దేశంపై గాని రాష్ట్రంపైగా దాడీలకు పాల్పడినప్పుడు ఐక్యమత్యంగా ఉండి రక్షించుకోగలం అన్నారు. రాష్ట్ర, దేశ రక్షణ కోసం పోలీస్, ఇతర సెంట్రల్ అర్మడ్ ఫోర్స్ లలో ఉద్యోగాలను సాధించి రాష్ట్ర దేశ రక్షణ కొరకు దోహదపడటం, సహకరించడం చేయాలనీ కోరారు. రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్,ఏసీపీ ఆర్. ప్రకాష్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, చెన్నూర్ ఇన్స్పెక్టర్ దేవేందర్, రూరల్ సీఐ బన్సీలాల్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె నరేష్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్, లక్ష్మి ప్రసన్న, పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.



## నిండు గర్భిణీ హత్యకు గురైన తలండి శ్రావణి కుటుంబాన్ని పరామర్శించిన....సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు.

**చింతలమానేపల్లి:అక్టోబర్ 29,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని,గెర్రె గ్రామంలో ఇటీవల హత్యకు గురైన నిండు గర్భిణి తలండి శ్రావణి కుటుంబాన్నిసిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయిహరీష్ బాబు పరామర్శించి ఆర్థిక సహాయంఅందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిందితులకు కఠినమైన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు కోసం సిఫారసు చేస్తామని, బాధిత కుటుంబానికి, ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారం విషయంలో ఉదారంగా వ్యవహరిస్తామని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని, హామీ ఇస్తు భరోసా కల్పించారు. 21వ శతాబ్దంలో కూడా కులాల కట్టుబాట్లతో ఒకరినొకరు చంపుకోవడం దారుణమని అన్నారు. తలండి శ్రావణి కుటుంబ సభ్యులకు, గ్రామస్తులు అందరూ అండగా నిలవడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మునావర్ షరీఫ్, ఎస్ఐ విక్రమ్, ఆర్ఐ నాగభూషణ్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్, మండల అధ్యక్షులు దామోదర్, ఎంఎల్ హెచ్ పి, అంగన్వాడి టీచర్, ఆయా, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేపటి కళాశాలల ఎస్ఎఫ్ఐ బందుకు డివైఎఫ్ఐ మద్దతు

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్**

**పెండింగ్ లో ఉన్న 1200 ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి**

**వాంకిడి,అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండింగ్లో ఉంది దీనిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేపు రాష్ట్రవ్యాప్త కళాశాలల బందుకు డివైఎఫ్ఐ మద్దతు ఇస్తుందని అన్నారు కొమురం భీం జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు బంద్ పాటించాలని వారు అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ డిగ్రీ విద్యార్థులు మరియు పీజీ ఇంజనీరింగ్ విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉండటం తోని పేద విద్యార్థుల్లో పై చదువులు చదవలేక పోతున్నారని అన్నారు ఫీజుల ద్వారానే పేద విద్యార్థులు విద్యాని అభ్యసిస్తున్నారని అలాంటి పెద విద్యార్థులకు నేడు పెండింగ్లో ఉన్న ఫీజు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు దాదాపు 1200 కోట్లు పెండింగ్లో ఉందని అన్నారు దీనిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు కళాశాలల యజమానం ప్రభుత్వానికి పలుసార్లు సమాచారం ఇచ్చిన




విడుదల చేయకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్ కోసం యజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు గత పాలకులు మరియు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఇది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు ఫీజులు విడుదల కాక పేద విద్యార్థులు విద్యాకు దూరమవుతున్నారని వారు అన్నారు రేపు జరగబోయే కళాశాల బందుకు డివైఎఫ్ఐ మద్దతిస్తూ బందులో పాల్గొంటామని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికానంద్ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్పి పార్టీని మంచిర్యాల జిల్లా 3 నియోజకవర్గాలలో అధికారంలోకి తీసుకురావాలి

**మంచిర్యాల జిల్లా స్థాయి ముఖ్య సమావేశంలో కార్యచరణ**

**మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** వచ్చే ఎన్నికలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని మంచిర్యాల జిల్లాలోని 3 నియోజకవర్గాలలో అధికారంలోకి తీసుకురావాలని నాయకులు కోరారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా స్థాయి ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు .ఈ మంచిర్యాల జిల్లా స్థాయి ముఖ్య సమావేశంలో కార్యచరణ రూపొందించారు .అలాగే పార్టీ జిల్లా స్థాయి ముఖ్య సమావేశంలో మంచిర్యాల జిల్లాలో కార్యాలయం ఏర్పాటు గురించి, మండల కేంద్రాల్లో గ్రామ కేంద్రంలో పార్టీ జెండా గద్దెలను నిర్మించడం,తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు .త్వరలో మండలాల్లో గ్రామాల్లో పర్యటించి తెలంగాణ రాజ్యాధికార పార్టీని బలోపేతం చేయాలని తీర్మానించారు . ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మహేశ్ వర్మ , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ లతీఫ్, జిల్లా మహిళా నాయకులు పుట్ట లావణ్య, జిల్లా నాయకులు పాకాల దినకర్, దాస్యకు దీపక్, శ్రీపతి సాయికుమార్, పడాల శివతేజ, బండారి చిరంజీవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పోస్టులకు దరఖాస్తు చేసుకోగలరు

**మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్లు బి4, బి ఏ ఎం ఎస్ -1, బి హెచ్ ఎం ఎస్ -2, యునాని -1 పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని కావున అర్హులైన అభ్యర్థులు ఈనెల 30 నుంచి నవంబర్ 3 వరకు పని దినములలో ఉదయం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల లోపు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, ఐడిఓసి, నస్పూర్,మంచిర్యాలలో అందజేయాలన్నారు . పూర్తి వివరాలకు సంబంధిత వెబ్సైట్ https://mancherial telangana. gov. inలో సందర్శించాలని సూచించారు.

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం కుదుటపడి ప్రజల్లోకి రావాలని పాద యాత్ర

**మంచిర్యాల /నస్పూర్ .29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం కుదుటపడి ప్రజల్లోకి రావాలని మనసారా కోరుకుంటూ పాద యాత్రను ప్రారంభించారు . నస్పూర్ పట్టణంలోని హనుమాన్ ఆలయం వద్ద నుంచి గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం వరకు పాద యాత్రను సింగిల్ విండో డైరెక్టర్ దర్ని మధు, మాజీ యూత్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ళ సంపత్ రెడ్డి ల తో కలిసి హనుమాన్ టెంపుల్ లో పూజ చేసి మాజీ ఎంపీటీసీ సభ్యులు భూపతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మమత రవీందర్, మారు మల్లయ్య, రావి కిషన్, చిందం మల్లేష్, కొండ్ర లింగయ్య, వెంగళఝసాగర్లు బుధవారం పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గ ప్రియతమ నాయకులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనారోగ్యంతో



ఆసుపత్రిలో ఉన్నందున వారు త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యవంతులుగా తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగు పెడతారని ఆకాంక్షిస్తూ ఆ దేవుని ప్రార్థిస్తూ గూడెం సత్యనారాయణ స్వామికి మొక్కుకున్నామని అందులో భాగంగా పాదయాత్ర ద్వారా బయలుదేరినట్లు తెలిపారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రేమ్ సాగర్ రావు పేరు మీద ప్రత్యేక అర్చన పూజా కార్యక్రమాలు చేపట్టి అనంతరం పాదయాత్ర ప్రారంభించారు.

# మంచిర్యాల జిల్లాలో దంచి కొడుతున్న వాన

### వర్షం నీటి తో నిండి పోయిన లోతట్టు ప్రాంతాలు, రోడ్లు

**మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** " మొంథ" తుపాన్ ప్రభావం తెలంగాణా జిల్లాలో కూడా భారీ ప్రాశాలకు కారణమైంది. మంచిర్యాల జిల్లాలో బుధవారం సాయంత్రం నుంచి భారీ వర్షం కురుస్తోంది. చాలా రోజుల తర్వాత మళ్లీ వర్షాలు ముఖ్యంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో జిల్లా, పట్టణ ప్రజలు లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారు. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో వర్షం ప్రారంభమైన కొద్దిసేపటికి రోడ్లు, కాలనీలు వర్షం నీటితో నిండిపోయాయి. జిల్లాలో రాబోయే 24 గంటల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కూడా సూచించింది. వాతావరణ శాఖ అధికారులు తెలంగాణలోని 16 జిల్లాలకు ఫ్లాష్‌ఫ్లడ్ గా హెచ్చారిక చేశారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, జనగామ, భువనగిరి, హన్మకొండ, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, పెద్దపల్లి జిల్లాలకు వరద ముప్పు-గా ,వరంగల్, హన్మకొండ, మహబాబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది . ఈ మూడు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అలాగే పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేస్తో , ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, సిద్దిపేట, జనగామ, భువనగిరి, భూపాలపల్లి, సూర్యాపేట జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని ,కొన్నిజిల్లాలకు




ఎల్లో హెచ్చరికలు చేసింది . ఇక ఆసిఫాబాద్, మంచిర్యాల ,నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, రంగారెడ్డి, నల్గొండ, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది . ఇక మంచిర్యాల జిల్లాలోని 18 మండలాల్లో బుధవారం కురిసిన వర్షపాతం వివరాల ప్రకారం జన్నారంలో 0.8 మి. మి. లు, దండేపల్లి లో 0, లక్షెట్టిపేట లో 4, హాజీపూర్ లో 1.8, కాజీపేట లో 7.6, తాండూరులో 0, భీమినిలో 0.8, కన్నెపల్లిలో 0, వేమనపల్లిలో 3.2, నిన్నెల్ లో 3.6, బెల్లంపల్లిలో 4.4, మందమర్రిలో 6.8, మంచిర్యాల 2.8, నస్పూర్ లో 2.2, జైపూర్ లో 2.8, భీమారంలో 0, చెన్నూరులో 2.2, కోటపల్లిలో 2.4 వర్షపాతం నమోదైనట్లు అధికారులు వివరించారు. మొత్తం కురిసిన వర్షపాతం జిల్లాలో 2.5 గా నమోదు అయింది. కాగా ఈ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.

## నవంబర్ నెలలో సిపిఆర్ఎంఎస్ స్కీం లో సభ్యత్వమున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్ ను సబ్మిట్ చేయాలి

### సింగరేణి జిఎం (పర్సనల్) జీవి కిరణ్ కుమార్

**మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి):** సిపిఆర్ఎంఎస్ స్కీం లో సభ్యత్వమున్న సింగరేణిలోని మాజీ ఉద్యోగులందరూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ను సబ్మిట్ చేయాలని సింగరేణి జిఎం (పర్సనల్) జీవి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో సూచించారు. లైఫ్ సర్టిఫికెట్ ను డిజిటల్ మాధ్యమంలో జీవన్ ప్రమాణ్ ఆండ్రాయిడ్ అనువర్తనాన్ని ఉపయోగించి తమ తమ మొబైల్ ఫోన్లలో లేదా, ఏదైనా దగ్గరలోని మీ-సేవ కేంద్రం వద్ద నైనా సమర్పించి నిరాటంకమైన వైద్య సేవలను పొందవలసిందిగా ఆయన వివరించారు. దీనికి సంబంధించి ఏమైనా తదుపరి వివరాలు లేదా సమాచారం అయినా లేదా పూర్వ పద్ధతిలో హార్డ్ కాపి ఫార్మాట్ ను నింపడం ద్వారా లైవ్ సర్టిఫికెట్ ను సమర్పించదలచిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తమ తమ ఏరియాలలోని "ఏటిబి సెల్ " కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.

డిజిటల్ మాధ్యమంలో లైవ్ సర్టిఫికెట్ ను ఇంటి వద్దనే జీవన్ ప్రమాణ లింకు, లైఫ్ సర్టిఫికెట్ ఫారం లింకు లాంటి ఉపకారణాలను వినియోగించి ఇంటి వద్దనే భార్యా,భర్త లు ఇరువురు సౌకర్యవంతంగా సమర్పించవచ్చని తెలిపారు. ఏది ఏమైనా నవంబర్ నెలలో ప్రతి ఏడాది లాగే తప్పనిసరిగా మెడికల్ కార్డు రెన్యువల్ కోసం లైవ్ సర్టిఫికెట్ ను నవంబర్ నెలలో సమర్పించడం మర్చిపోవద్దని తెలిపారు.



## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే "అమ్మకు అక్షరమాల"ను విజయవంతం చేయాలి

### జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్

**మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే "అమ్మకు అక్షరమాల"ను మంచిర్యాల జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ కోరారు ."అమ్మకు అక్షరమాల" కార్యక్రమం 2025-26 అమలుకు సంబంధించి జిల్లాలోని ఇతర శాఖలతో సమన్వయ సమావేశంజిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ అధ్యక్షతన బుధవారం వయోజన విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పురుషోత్తం మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమం లో భాగంగా జిల్లాలో 31 వేల 435 నిరక్షరాస్యులని వారికి చదువు నేర్పించుటకు 3 వేల 13 మంది వాలంటీర్ టీచర్స్‌ను గుర్తించి ఉల్లాస్ ఆప్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి, ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓ.బి లకు అలాగే విఓఎలకు నేటి (30 వ తేది ) నుంచి రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సిఆర్పిలచే శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని,శిక్షణ కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, డిప్యూటీఎస్ఓ. హనుమంత రెడ్డి, జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, డిఆర్డిఎ ఆఫీస్ డి.పి.ఎం. రామచందర్, సర్ప్ నుంచి వచ్చిన సిఆర్పిలు తిరుమల, అమీనా డిఆర్పి సుమన్ లు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి నియామక పత్రాలు అందవేత

**మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా ఇన్చార్జి లుగా నియమితులైన దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు లకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయం లో జరిగిన సమావేశంలో నియామక పత్రాలను బి.ఎస్.పి తెలంగాణ చీఫ్ ఇబ్రామ్ శేఖర్ బుధవారం అందజేశారు .ఈ సందర్భంగా వారికి బిఎస్పి జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ నిషాని రామచంద్రం, మరొక కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద్ రావు, రాష్ట్ర నాయకులు కాదాశి రవీందర్ , మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా ఇన్చార్జులుగా నియామకమైన దాగం శ్రీనివాస్ నాగుల కిరణ్ బాబు జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.





# లంబాడీగూడలో కార్డేన్ సార్చ్..

బేజ్జూర్ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి): మండలంలోని లంబడిగూడ గ్రామంలో బుదువారంజిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్ మరియు ఎస్డిపిఓ వహీదుద్దీన్ ఆదేశాల మెరకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ ప్రోగ్రాంలో కౌటాల సర్కిల్ సిఐ గారు మరియు సిర్పూర్ టి కౌటాల చింతనపల్లి బెజ్జూర్ మండలాల ఎస్సైలు మరియు ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొనడం జరిగింది ఇందులో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించగా 40 లీటర్ల గుడుంబా 1000 లీటర్ల గుడుంబాపానకం మరియు 15 పత్రాలు సరిగా లేని వాహనాలను పట్టుకోవడం జరిగింది రెండు కేసులు నమోదు చేసారు.మరియు పానాకాన్ని పారబోయడం జరిగింది మరియు ఆ వాహనాలను ఫైన్ లు వేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్తులతో కౌటాల సర్కిల్ సిఐ బి సంతోష్ కుమార్ గారు గుడుంబా వల్ల జరిగే నష్టాలు మరియు అది తయారీ అయ్యే విధానం గురించి మాట్లాడి ప్రజలు దానికి దూరంగా ఉండి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని చెప్పారు మరియు కొత్తగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని సూచించారుద

# చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి


**మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు**

మంచిర్యాల ,29,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 10 శాతం లేని అగ్రకులాల వారు దేశాన్ని 79 సంవత్సరాలుగా పాలిస్తున్నారని, దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు పాలించబడుతున్నారని ఇదేనా ప్రజాస్వామ్యం, ఇదేనా సామాజిక న్యాయమని అడుగుతున్నామని అన్నారు పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీల నుంచి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినప్పటికీ బీసీ రిజర్వేషన్ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న 85 కోట్ల మంది బీసీలకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా బీసీలకు రావలసిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ ,నాయకులు శాఖపూరి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, చలిమల అంజయ్య, అంకం సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న1200 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌ను వెంటనే విడుదల చేయాలని

సిర్పూర్ (టి) అక్టోబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండిం గ్ లోఉన్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేపు రాష్ట్రవ్యాప్త కళాశాలల బం ద్ లో భాగంగా ఎస్ఎఫ్ఐ వారికి డివైఎఫ్ఐ పూర్తి మద్దతు ఇస్తు న్నామని డివైఎఫ్ఐ జిల్లా కార్య దర్శి గొడిసెల కార్తీక్ తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు బంద్ పాటించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్, డిగ్రీ విద్యా ర్థులు మరియు పీజీ ఇంజనీరింగ్ విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ ఉండ టంతో పేద విద్యార్థులు చదువు లు చదవలేక పోతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా ర్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రూపంలో ఫీజుల చెల్లిస్తుందనే ఉద్దేశంతో విద్యను అభ్యసిస్తున్నా రని అలాంటి పెద విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రియంబర్స్ మెంట్ పెండింగ్ లో ఉండి ఇప్పటి వరకు రాకపోవడంతో విద్యార్థు లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు,దాదాపు 1200 కోట్లు పెండింగ్లో ఉందని అన్నారు.దీనిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కళా శాలల యజమానం ప్రభుత్వానికి పలుసార్లు సమాచారం ఇచ్చిన విడుదల చేయకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్



కోసం యజ మాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. గత పాలకులు మరియు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ప్రభుత్వాలు మారిన,పాలకులు మారిన,విద్యార్థులకు తీవ్ర అన్యా యం జరుగుతుందని అన్నారు ఫీజులు విడుదల కాక పేద విద్యా ర్థులు విద్యాకు దూరమవుతున్నా రని అన్నారు. రేపు జరగబోయే కళాశాల బందుకు డివైఎఫ్ఐ మద్దతిస్తూ కళాశాలల బంద్ లో పాల్గొంటామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్ తెలి పారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికానంద్ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఏలాంటి షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**✦జిల్లా అడిషనల్ కలెక్టర్ కు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో వినతి**

ఆసిఫాబాద్ టౌన్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి: ఎటువంటి తేమ పరీక్ష లేకుండా పూర్తిస్థాయిలో రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కు బుధవారం బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ వ్యవసాయం పై ఈ ఏడాది వాతావరణ దుష్ప్రభావం పడిందన్నారు. ఈ ఏడాది అధిక వర్షాలతో పత్తి చెట్లకు ఖాతా, పూత విపరీతంగా రాలిపోయి పంట కేవలం 20% నుండి 30% మాత్రమే దిగుబడి వచ్చేలా ఉంది దీంతో రైతులకు కనీస పెట్టుబడి డబ్బులు కూడా వచ్చేలా లేవు కౌలు రైతుల పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉందని ఇప్పుడు కురుస్తున్న వర్షాలు



రైతులని కోలుకోలేకుండా చేస్తున్నాయని కావున మీరు చొరవ తుసుకొని ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లి తేమ పరీక్ష లేకుండ పూర్తి స్థాయిలో పత్తి కొనుగోలు చేసే విధంగా దోహదపడాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు బొట్టుపల్లి సాయి కృష్ణ, పిప్పిరి సమ్మన్న,గుడికందుల రాము తదితరులు ఉన్నారు.

# కుష్ఠు వ్యాధినివారణఅవగాహన సదస్సు

చింతల మానేపల్లి:అక్టోబర్ 29,(ప్రజాజ్యోతి): కుష్ఠు వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు అవ్వాలని, కుష్టు వ్యాధి నివారణ రాష్ట్ర బృందం సభ్యుడు డాక్టర్ సంపత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పిహెచ్సిలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు కుష్ఠు వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ వ్యాధి ప్రారంభ దశలోనే గుర్తించి ఎండిటి ద్వారా పూర్తిగా నయం చేయవచ్చాన్నారు. ఎల్సిడిసి పై అవగాహన కల్పించి పిహెచ్సిలోని రికార్డ్స్, రిపోర్ట్సు పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ సకల రెడ్డి, ఏపిఎంఓలు అరుణ, రాములు నాయక్, లెప్రసీ కోఆర్డినేటర్ రాజేందర్, పిహెచ్సి వైద్యాధికారి పవన్ కళ్యాణ్ రెడ్డి, సిబ్బంది హరిసింగ్, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు..



# బహుముఖ విస్తరణతోనే సింగరేణికి భవిష్యత్

- ప్రక్రియ పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు
- సింగరేణి సిఎండి అండ్ బలరాంసింగరేణి సిఎండి అండ్ బలరాం



**మంచిర్యాల, 29, అక్టోబర్ ( ప్రజాజ్యోతి):** విభిన్న రంగాల్లో సింగరేణి సాధిస్తున్న పురోగతి భేష్ అని విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా మాజీ సీఎండీ ఎ.పి.వి.ఎన్.శర్మ 24 ఏళ్ల తర్వాత సింగరేణీయులను ఉద్దేశించి మాట్లాడటం ఆనందంగా ఉందని , సింగరేణి గ్లోబల్ ద్వారా అంతర్జాతీయ మైనింగ్ కార్యక్రమాలని సింగరేణి సీఎండీ, బలరామ్ అన్నారు. ప్రతి పనిలో, ప్రక్రియలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం అంతగా ఉండదని, లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు, అవినీతికి ఆస్కారం ఉంటుందని సింగరేణి సంస్థ మాజీ సీఎండీ ఏపీ వి ఎన్ శర్మ అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎ.పి.వి.ఎన్.శర్మ ప్రసంగిస్తూ సింగరేణి సంస్థలో పనిచేసిన కాలంలో తీసుకువచ్చిన సంస్కరణల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని, ఇప్పటికే కొన్ని విదేశాల్లో బొగ్గు తవ్వకాన్ని నిలిపివేశారన్నారు. సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు విస్తరించడం హర్షించదగిన విషయమని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణి సంస్థకు తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ అని ప్రశంసించారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని, రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్, థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి అన్వేషణ జరుపుతోందని, ఈ విధంగా బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థగాను, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ సంస్థగాను విస్తరించనుందని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, పలువురు అధికారులు ఏపీవీఎన్ శర్మ సేవలను గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను ఘనంగా సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్)డటి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# చాందా(టి) గ్రామస్తులకు మావల ఆర్థిక అక్షరాస్యత ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం





**ముఖ్య అతిథులుగా పాల్గొన్న లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉప్పల్ కుమార్ ధామ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పద్మభూషణ్ రాజు**

**సిర్పూర్ (టి) అక్టోబర్ 29, ప్రజాజ్యోతి న్యూస్:** ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ రూరల్ మండలం చాందా (టి) గ్రామంలో మావల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లీడ్ డిస్టిక్ మేనేజర్ (ఎల్డియం) ఉత్పల్ కుమార్ దామ్, జిల్లా పరిశ్రమల శాఖా అధికారి పద్మభూషణ్ రాజు హాజరై మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ కొరకు బ్యాంకులు నిరంతరం కృషి చేస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలన్నారు. అకౌంట్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తక్కువ ప్రీమియం పథకాలతో కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసా ఉంటుందనీ అన్నారు. ఒక్కో పథకానికి రెండు లక్షల రూపాయల చొప్పున బీమా సౌకర్యం కలదని తెలిపారు. అకౌంట్ కలిగిన వారు తప్పకుండా కేవైసీ చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల శాఖ జిల్లా అధికారి పద్మభూషణ్ రాజు మాట్లాడుతూ ఆధార్ కార్డు తప్పనిసరి అని, ఆధార్ కార్డులో తప్పులు ఉంటే ఆధర్ కేంద్రాల ద్వారా సవరణ చేసుకోవాలని సూచించారు. బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం మావల సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ కమలాకర్, భూమన్న లు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. సంపాదన, ఖర్చులకు అనుగుణంగా పొదుపు చేసి ఆర్థికంగా ఎదగాలన్నారు. అకౌంట్ లేనివారు జన్ ధన్ యోజన పథకంలో జీరో అకౌంట్ తీసుకోవాలని సూచించారు. డిజిటల్ పేమెంట్స్ చేస్తున్న క్రమంలో జాగ్రత్త వహించాలన్నారు. సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల గురించి తెలియజేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్బిఐ అంబుడ్స్ మెన్ గురించి అవగాహన కల్పించారు. సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వద్దని తెలిపారు. మోసపూరిత కాల్ లకు స్పందించవద్దని, ఆధార్ కార్డు వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఓటీపీలు చెప్పవద్దని గ్రామ ప్రజలకు తెలిపారు. సైబర్ మోసాల పట్ల 1930 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ మేనేజర్ పృథ్వీరాజ్, అసిస్టెంట్ మేనేజర్ ఆదర్శ్ లు మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ద్వారా యువత స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఖీ, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, కారోబారి సాయి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆత్మగౌరవ నిరసన ర్యాలీకి తరలిరావాలి

**జన్నారం,అక్టోబర్ 29(ప్రజాజ్యోతి) :** దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీకీ మండలం నుండి మాదిగలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండుకూరి ప్రభుదాస్ కోరారు.ఈ నెల 7వ తేదీన సుప్రీం కోర్టు హాల్ లో లాయర్ రాకేష్ తన కాలి బూటును దళితుడైన చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పైకి విసిరాడని దీనికి నిరసనగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపు మేరకు నవంబర్ 1 శనివారం రోజున హైదరాబాద్ మహానగరంలో నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ ర్యాలీకి మండలం నుండి మాదిగలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జంగం రవి, ఉపాధ్యక్షులు బచ్చలి కృష్ణ, నాయకులు మంద రాజేష్, దుమల ప్రవీణ్, కుడుకల రాజు, దుమల రమేష్, మామిడిపల్లి ఇందయ్య, బచ్చల శివ, ముల్కల సత్తన్న, దుమల ఎల్లయ్య, కొండకూరి ప్రశాంత్,దుమల రాజనర్సు, మామిడిపల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావును పరామర్శించిన అక్షయ్ కుమార్



**జన్నారం, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు, చింతగూడ గ్రామ వాసి మేకల అక్షయ్ కుమార్ పరామర్శించారు.హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా బుధవారం రోజున ఎమ్మెల్యే స్వగృహానికి వెల్లిన అయన సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఉపాధి హామీపని 2025-2026ఆర్థిక సంవత్సరము పని నిర్వహణ కార్యక్రమగ్రామ సభ....

**డబ్బా గ్రామ పంచాయతీకార్యాలయంలో...**

**చింతలమానేపల్లి:అక్టోబర్ 29,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లిమండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఆదేశాల మేరకు 2025అక్టోబర్ 30 న,ఉదయం 10 గంటలకు,రాబోయే ఆర్థిక సంవత్సరం (2025-26) నకు సంబందించిన ఉపాధి హామీ పని నిర్వహణ కోసం జరిగే కార్యక్రమాల పట్టిక రూపకల్పనా కోసం.. డబ్బా గ్రామ పంచాయతీ లో గ్రామ సభ ఏర్పాటు చేయడం నిర్వహింబడును, ఇట్టి సభకు గ్రామ సభ సభ్యులు సకాలంలో హాజరు కాగలరని డబ్బా గ్రామపంచాయతీ కార్యాలయ కార్యదర్శి పేర్కొన్నారు.



## గుర్తింపు సంఘం నాయకులతో జిఎం రాధాకృష్ణ సమావేశం..



**మందమర్రి, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యు.సి యూనియన్ నాయకులతో 11 వ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించారు. ఏరియా జి.ఎం ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జి.ఎం ఎం. రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతు సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని అన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యతను ఇస్తుంది అని తెలిపారు. గత సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు. పరిష్కరించిన సమస్యలను వివరించారు. గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్పత్తి లక్ష్య సాధనలో ఎల్లప్పుడూ సహకరిస్తున్నట్లుగా మునుముందు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం సురేష్, సివిల్ ఎస్.ఇ రాము, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డి.వై.సీ.ఎం.వో ఎం.మధు కుమార్, డి.వై.పి.ఎం సందీప్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏఐటీయూసీ జాయింట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, సీనియర్ అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం





**ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ అక్టోబర్ 29:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా, సమాజ సేవలో భాగస్వామ్యాన్ని గుర్తుచేస్తూ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబచారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ లాల్ పాటిల్ ఐపిఎస్ గారు ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు, ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ గారు రక్తదానం చేసి,పోలీస్ వ్యవస్థ సమాజ సేవలో ఎప్పుడూ ముందుంటుందనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ...**

- రక్తదానం మనిషి చేయగలిగే అత్యున్నత మానవతా సేవ అని తెలిపారు
- మన రక్తం మరొకరి ప్రాణానికి ప్రాణాధారం అవుతుంది.ఇది కేవలం దానం కాదు, మనిషితనం పట్ల ఉన్న నిజమైన నిబద్ధత అని
- పోలీసు ఉద్యోగం

అంటే కేవలం చట్టం పరిరక్షణ మాత్రమే కాదు, ప్రజల జీవన రక్షణ కూడా అని,అందుకే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి పోలీస్ పాల్గొనాలి అని తెలిపారు.పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం మనం చేసే ప్రతి సేవా కార్యక్రమం వారికి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు.అలాగే రక్తదానం చేయడానికి ముందుకొచ్చిన 103 మంది స్థానిక యువతకి,పోలీస్ అధికారులకు, పోలీస్ స్టేషన్ సిబ్బంది,మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది కి ఎస్పీ గారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి సేవాభావం సమాజంలో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రేపు అనగా తేదీ:30-10-2025 పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగాసైకిల్ ర్యాలీనీ నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు కాగజ్నగర్ డిఎస్పి వాహిదుద్దీన్, సిఐలు,ఆర్ఐ లు,ఏఆర్ హెడ్ క్వాటర్స్ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది , హోం గార్డులు మరియు ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.






## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు...

✦ **పశువైద్యాధికారిరాకేష్.....**

**చింతలమానేపల్లి:అక్టోబర్ 29,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలంలో మురళి గూడ గ్రామం లో గాలికుంటు నివారణ టీకాల కార్య క్రమాన్ని పశువైద్యాధికారి రాకేష్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ఈ ఏడాది అధిక వర్షాలతో పశువులు వ్యాధుల బారినపడుతున్నాయని తెలిపారు. రైతులు తమ ఆవులు, గేదెలు,ఎద్దులకు టీకాలు వేయించాలని సూచించారు. అలాగే పశువైద్యశాఖ అధికారులు, సిబ్బంది ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని,అత్యవసర సమయంలో సంప్రదించాలన్నారు. అనంతరం పశువులకు బలాన్ని అందించే మల్టీమిక్స్ పౌడర్ ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పశు వైద్య శాఖ అధికారులు,సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జైనూరు పోలీసులు హిస్టరీ షీటర్లకు కౌన్సిలింగ్-సత్ప్రవర్తనతో జీవన మార్గం వైపు ప్రేరణ

**అసిఫాబాద్, కొముురం భీం జిల్లా ప్రజా జ్యోతి:** జైనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు హిస్టరీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. రవి కుమార్ ఆధ్వర్యం వహించారు. కౌన్సిలింగ్ సందర్భంగా హిస్టరీ షీటర్లతో మాట్లాడుతూ ఎస్ఐ గారు, "నేరప్రవర్తన తాత్కాలిక లాభాలను ఇస్తుందేమో కాని దీని ఫలితాలు జీవితాంతం చేదుగానే ఉంటాయి" అని హెచ్చరించారు. భవిష్యత్తులో చట్టబద్ధమైన మార్గంలో జీవిస్తూ, సత్ప్రవర్తనతో సమాజంలో మిళితమవ్వాలని సూచించారు. పోలీసుల అవగాహన -చట్టాన్ని గౌరవించండి శ్రీ రవి కుమార్ గారు హిస్టరీ షీటర్లకు సూచిస్తూ, సమాజంలో గౌరవం పొందాలంటే చట్టాన్ని గౌరవించడం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. నేరాల నుండి దూరంగా ఉండి, కుటుంబం మరియు సమాజం అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. "పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల భద్రత, శాంతి కోసం పనిచేస్తారు. మీరు కూడా చట్టబద్ధంగా జీవించి సమాజంలో సత్ప్రవర్తనతో ఉండాలి" అని సూచించారు. సామాజిక పునరావాసం -నేరజీవితం నుండి విముక్తి కౌన్సిలింగ్లో పాల్గొన్న హిస్టరీ షీటర్లను పునరావాస మార్గంలో నడిపించడానికి జైనూరు పోలీసులు ప్రోత్సహించారు. ఉపాధి అవకాశాలు, విద్య, కుటుంబ మద్దతు వంటి అంశాల్లో సానుకూల మార్పులకు సహకరించాలనే దిశగా చర్చలు జరిపారు. సమాజం కోసం పోలీసుల పిలుపు జైనూరు పోలీస్ స్టేషన్ అధికారులు సమాజ శాంతి భద్రత కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజల సహకారం లేకుండా నేరాలను అరికట్టడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.





# వైద్యుల పై చర్యలు తీసుకోవాలి

**మందమర్రి, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి ):** సింగరేణి కార్మికుడు తాళ్ల రమేష్ మృతదేహం వద్ద నివాళులు అర్పించిన గుర్తింపు సంఘం నాయకులు సలేంద్ర సత్యనారాయణ. పట్టణంలోని ప్రాణహిత కాలనీలో నివాసం ఉంటు ఏరియా వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తున్న తాళ్ల రమేష్ అనారోగ్యంతో సింగరేణి ఆసుపత్రి నుంచి హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రికి రిఫర్ చేశారని సత్యనారాయణ అన్నారు. ఇక్కడ సరైన సదుపాయాలు లేక మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు పంపితే అక్కడ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా రమేష్ మృతి చెందినట్లు ఆరోపించారు. అనారోగ్యంతో ఉన్న రమేష్ సమస్య పట్ల కొత్తగూడెం సింగరేణిలో వైద్య అధికారులు సైతం అత్యవసర సమయంలో స్పందించలేదని మండిపడ్డారు. సింగరేణిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంటే మరోచోటికి వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదని తక్షణమే సింగరేణిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. రమేష్ మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. నాయకులు సుదర్శన్, శర్మ, వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, శ్రీనివాస్, దినేష్ లు నివాళులు అర్పించారు.

## కల్వాడ ఒడ్డుగూడ ఆర్అండ్ బి రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు


**సిర్పూర్ (టి) అక్టోబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని దహేగాం మండలంలోని లగ్గాం గ్రామం కల్వాడ నుండి ఒడ్డుగూడ వరకు ఉన్న బీటీ రోడ్డు మొన్నటి వర్షాల కారణంగా దెబ్బతినడంతో ఆ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆర్అండ్బి రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లా డుతూ మరమ్మతులతో పాటు కల్వాడ నుండి ఒడ్డుగూడ వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించ డం జరిగిందని అన్నారు. హ్యామ్ ఫేస్1 కింద ఆ పనులను కూడా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ రంజిత్, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్, మండల అధ్యక్షులు దామోదర్, దూగుంట రాజన్న, కొఠారి బాపు, గోపాల్, బొజ్జు తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును ప్రమర్శించి తన్నీరు సత్యనారాయణ



**చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విటల్**



**సిర్పూర్ (టి) అక్టోబర్ 29,ప్రజా జ్యోతి న్యూస్:** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణించడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండేవిటల్ సిర్పూర్ (టి) మాజీ ఎంపీపీ సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి సోహెల్ అహ్మద్,శ్రీకాంత్, వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హైదరాబాదులోని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నివాసానికి వెళ్లి స్వర్గస్తులైన వారి తండ్రి సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివా ళు లు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును పరామర్శించి ధైర్యంతో ఉండాలని ఓదార్చారు.అనంత రం ఎమ్మెల్సీ దండే విట్టల్ మాట్లా డుతూ,మానవుని పుట్టుక గిట్టుక కొరకు ఉంటుందని అన్నారు. జీవితం ఒక ప్రయాణం లాంటిదని ఆ ప్రయాణాన్ని మంచిగా ఆస్వా దించాలని అన్నారు.దేవుడు ప్రసా దించిన జీవితాన్ని మంచికి ఉప యోగించాలని ఇతరుల జీవితా ల్లో వెలుగులు నింపాలని మన జీవితం మన సొత్తు కాదని దేవు డు ఇచ్చిన వరమని ఆ వరాన్ని మంచి కోసం వినియోగించుకోవా లని ప్రజాసేవలో భాగంగా జీవితా న్ని ఇతరుల కోసం వినియోగించి పుణ్య పనులు చేయాలని పేద వారికి అండగా, సామాన్య మాన వునికి తోడుగా,మధ్య తర గతి వారికి ధైర్యంగా ఉంటూ మానవత సేవ దురుకల్పథంతో సహాయ సహకారాలు అందిస్తూ పుణ్యాలు చేస్తే మనం ఈ ప్రపంచంలో లేన ప్పటికీ కూడా వారి ప్రార్ధనలతో స్వర్గంలో కూడా శాంతిగా ఉంటా మని అన్నారు.సిద్దిపేట మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, పేద ప్రజలకు అండగా నిలిచారని, జీవితాంతం సేవలు అందించారని నిరుపేద ప్రజలకు ఆసరాగా ఉన్నారని వారు నిత్యజీవితంలో చేసిన సేవలను కొనియాడుతూ తన్నీరు హరీష్ రావు తండ్రి సత్య నారాయణ భౌతిక గాయానికి నివాళులు అర్పించడానికి ఎంతో మంది ప్రముఖులు వచ్చారని అందులో భాగంగానే ఈరోజు నాయకులతో కలిసి తన్నీరు హరీష్ రావును పరామర్శించి, వారి తండ్రి నారాయణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిం దని అదేవిధంగా సిద్దిపేట మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను ఓదార్చడం జరిగిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండేవిటల్ తెలియజేశారు.

# చిన్న తిమ్మాపూర్ లో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన సిర్పూర్ (టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

ఖ**సిర్పూర్ (టి) అక్టోబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్:** భీమిని: మండలం లోని చిన్న తిమ్మాపూర్ గ్రామంలో రూ.20 లక్షలతో అంచనా తో ఎంజీఎన్ ఆర్ఇజిఎస్ కింద మంజూరైన నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వా యి హరీష్ బాబు మాట్లాడుతూ త్వరితగతిన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించి, గ్రామ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగామోహన్, పీఆర్ డీఈ సంతోష్ కుమార్, జేఈ రాఘ వేంద్ర, పంచాయతీ కార్యదర్శి తిరుపతి,మాజీ ఎంపీపీ నర్సింగ్ రావు,శ్రీనివాస్,



తిరుపతి, మల్లేష్, గంగారం, వినోద్, శ్రీకాంత్, రాకేష్, వనజ,శంకర్ గౌడ్, భూమయ్య, నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొట్టమొదటి ఉప ప్రధాన మంత్రి బర్త్ యానివర్సరీ సందర్భంగా డిగ్రీ కళాశాల విద్యా ర్థులకు వ్యాసరచన పోటీలు

**సిర్పూర్ (టి) అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని మండలంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొట్టమొదటి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ బర్త్ యానివర్సరీ సంద ర్భంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ తూ దూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు.ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనరసింహ, లెక్చరర్లు,జనార్ధన్, ముంజం రాజే శ్వర్,గెస్ట్ లెక్చరర్లు మహేష్,సతీష్ సానియా,స్రవంతి, అపూర్వ లతో కలిసి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూడూరు దత్తా త్రేయ వ్యాస రచ న పోటీలు నిర్వ హించారు. అనం తరం ఇన్చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మీనర సింహం మాట్లాడుతూ! మొట్ట మొదటి ఉప ప్రధాన మంత్రి సర్దా ర్ వల్లభాయ్ పటేల్ బర్త్ యాని వర్సరీని పురస్కరించుకొని గవర్న మెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు పాటల పోటీలు,ఉపన్యాసాలు వ్యాస రచన పోటీలు,నిర్వహించ డం జరిగిందని అన్నారు.ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో నిర్వహిం చిన వివిధపోటీల్లో పాల్గొన్నవిద్యా ర్థులకు బహుమతులు ప్రధానం చేశామని అన్నారు,విద్యార్థులకు నిర్వహించిన పోటీలు విజయ వం తం కావడానికి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సహకారం కృషితో విద్యార్థుల వ్యాసరచన పోటీలు విజయవంతం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా ర్థిని/ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సమస్మ రణ వారోత్సవాలను పురస్క రించుకొని సమాజసేవలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేసిన పోలీస్ అధికా రులు,సిబ్బంది,స్థానికయువత

**సిర్పూర్ (టి) అక్టోబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాలను సత్కరించుకొని పోలీస్ అమరవీరులకు ఘనంగా నివా ళులు అర్పించారు.విధినిర్వహ ణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడుతు అం దులో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.అధికారులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ప్రారంభించి ఏ ఎస్ పి చిత్తరంజన్ తో కలిసి రక్తదానం చేసిన ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అనంతరం ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లా డుతూ! రక్తదానం మహాదానము అని అన్నారు.అన్ని దానాల కం టే రక్తదానం గొప్పదని రక్తదానం తో ఇంకొకరి ప్రాణాలను రక్షించ వచ్చు అని అన్నారు. ఈ రక్త దానం సమాజసేవలో భాగమని ఇలాంటి సమాజ సేవ చేయడంలో పోలీసులు ముందుండి సంకల్ప త్వాన్ని వ్యక్తం చేస్తారని అన్నారు. రక్తదానం మనిషి చేయగలిగే అత్యున్నత మానవతా సేవ అని తెలిపారు.మన రక్తం మరొకరి ప్రాణానికి ప్రాణాధారం అవుతుం దని.ఇది కేవలం దానం కాదు, మానవత్వం పట్ల ఉన్న నిజమైన నిబద్ధత అని అన్నారు.పోలీసు ఉద్యోగం అంటే కేవలం చట్టం పరిరక్షణ మాత్రమే కాదని, ప్రజల జీవన రక్షణ కూడా అని,అందుకే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి పోలీస్ పాల్గొనాలని సూచించారు పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం మనం చేసే ప్రతి సేవా కార్యక్రమం వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.అలాగే రక్తదానం చేయడానికి 103 మంది



స్థానిక యువతకి,పోలీస్ అధికారులకు, పోలీస్ స్టేషన్ సిబ్బంది,మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వీరికి ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అభినం దించి హృదయపూర్వక కృతజ్ఞ తలు తెలిపారు. వీరి సేవాభావం సమాజంలో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.రేపు30-10-2025 తేదీ రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగం గా సైకిల్ ర్యాలీనీ నిర్వహిస్తున్నా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు కాగజ్న గర్ డిఎస్పి వాహిదుద్దీన్,సిఐలు, ఆర్ఐలు,ఏఆర్ హెడ్ క్వాటర్స్ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది , హెూం గార్డులు మరియు ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.

# పకడ్బందీగా వరి కొనుగోలు



కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 29 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం లోకేశ్వరం మండలంలోని హవర్గా గ్రామంలో పీఏసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, టార్పాలిన్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కేంద్రంలో నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర, టోల్ ఫ్రీ నంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. టెంట్, త్రాగునీటి వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు, వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి, పంట రుసుము సకాలంలో రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పంటకు మద్దతు ధర కల్పిస్తోందని, రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. ధాన్యాన్ని శుభ్రపరిచి, తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, టోల్ ఫ్రీ నంబర్ 9182958858 ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డి సి ఓ నర్సయ్య, జిల్లా పౌర సరఫరా అధికారి రాజేందర్, పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, తహసీల్దార్ భోజన్న, ఎం పి డి ఓ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ,ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు సకాలంలో ఇల్లు కట్టుకోవాలని మోటివేషన్ చేస్తున్న సిర్పూర్ [టి] ఎంపీడీఓ,పి. సత్యనారాయణ

**సిర్పూర్ (టి) అక్టోబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)కేంద్రంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో ఇందిర మ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారు లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రొసీడింగ్ కాపీలు అందజేసిందని ప్రెసిడెంట్ కాపీలు అందుకున్న లబ్ధిదారులు సకాలంలో ఇండ్లు నిర్మించుకోవ డానికి కృషి చేసుకోవాలని అట్టి లబ్ధిదారులను ఎంపీడీఓ పి.సత్య నారాయణ మోటివేషన్ చేశారు. తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ ప్రభు త్వం నిరుపేదలు ఆత్మగౌరవంతో నివసించడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించి పారదర్శ కతతో అమలుపరుస్తుందని ఇట్టి అవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వినియో గించుకోని సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవం తం చేసుకోవాలని కోరారు.అదే విధంగా సిర్పూర్(టి), లక్ష్మీంపూర్, బెంగాలీ క్యాంపులలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ను పర్యవేక్షించారు. మిగిలి ఉన్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులను కోరారు కార్యక్రమంలో సంబంధిత గ్రామాల సెక్రటరీలు,సిర్పూర్(టి) మేజర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ తిరుపతి పాల్గొన్నారు.

# ఫీహెచ్‌సీలు, సబ్‌సెంటర్ పనులు వేగవంతం చేయాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 29 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే కొనసాగుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, పనుల్లో నాణ్యతకు లోటు లేకుండా ఉండాలని ఆదేశించారు. అలాగే, వరద నివారణ పనుల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ప్రాజెక్ట్ పై పనుల వేగం పెంచాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా ఈ పనులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇంజనీరింగ్ శాఖల మధ్య సమన్వయం సాధించి అడ్డంకులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ చందు జాదవ్, ఈఈ ఇరిగేషన్ అనిల్, డిఈ పిఆర్ తుకారాం తదితర అధికారులు పాల్గొన్నారు.



# పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్సే రైటింగ్ టెస్ట్

**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకొని : జిల్లా ఎస్పీ డా .జి. జానకి షర్మిల**



**నిర్మల్, అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ఏ ఆర్ ముఖ్య కార్యాలయంలో ఎస్సే రైటింగ్ కంపిటేషన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు పని చేయు ప్రదేశంలో లింగ వివక్ష అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగింది.ఎస్ఐ నుండి ఆ పై స్థాయి అధికారి వరకు గ్రౌండ్ లెవెల్ లో పోలీసులు బలోపేతం చేయడం అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కాంపిటీషన్ లో ఐదుగురు ఆర్ .ఎస్. ఐ లు,46 మంది హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఇందులో కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి, ఎస్ఐ నుండి పై స్థాయి అధికారి వరకు ముగ్గురిని సెలెక్ట్ చేసి, ఆరుగురు పేర్లను రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుంది. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయిన పోలీస్ అధికారులకు సిబ్బందికి అప్రిసియేషన్ సర్టిఫికెట్, నగదు రివార్డు అందజేయడం జరుగుతుంది.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 44% ఫిట్మెంట్ అమలు చెయ్యాలి

**రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ మూర్తి**



**ఖానాపూర్ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 44 శాతం ఫిట్మెంట్ తో వేతన సవరణ అమలు చేయాలని ఏఐటియుసి అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎస్.మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నిర్మల్ ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన యూనియన్ సమావేశంలో మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2023 జులై నెల నుంచి అమలు కావాల్సిన పి. ఆర్. సి. అమలు చేయాలని , ఐదు విడతల డి. ఏ. మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి మాట్లాడుతూ వైద్య శాఖ లో గత 60 సంవత్సరాలు గా గుర్తింపు పొందిన యూనియన్ గా ఉద్యోగులకు ఎన్నో విజయాలు సాధించి పెట్టిందన్నారు. ఇటీవల కాలంలో కొందరు అధికారులు యూనియన్ నాయకులను మినహాయించకుండా బదిలీలు జరిపితే , రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకొని వాటిని రద్దు చేసి, వారికి రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. వైద్యశాల చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ విజయ లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పూర్వపు పెన్షన్ విధానాన్ని పునఃరుద్ధరించాలని, 317 జి.ఓ. ద్వారా ఇప్పటికీ న్యాయం జరుగని ఉద్యోగులందరినీ తక్షణం ఆదుకోవాలని , మహిళ నర్సింగ్ ఆర్డర్లీ లకు ఇస్తున్న అదనపు ఇంటి అద్దె అలవెన్స్ పురుషులకు కూడా చెల్లించాలని , టివివిపిలో అసిస్టెంట్ కమీషనర్ (నర్సింగ్) పోస్ట్ ను తక్షణం భర్తీ చేయాలని కోరారు. సీనియర్ చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ వనజ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసిన నర్సింగ్ డైరెక్టరేట్ ను తక్షణం ఏర్పాటు చేయాలని కోరారు ,. యూనియన్ నాయకులను అభినందించారు లినూతనకార్యవర్గంఎన్నికలి సమావేశంలో వైద్యశాల యూనియన్ గౌరవాధ్యక్షురాలుగా ఎన్ .విజయ లక్ష్మీ, అధ్యక్షులుగా బి.శేఖర్, కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా అపర్ణ, ఉపాధ్యక్షులుగా జయ లక్ష్మీ , తిరుపతి , రజనీ కాంత్ , ప్రశాంత్ కుమార్ కార్యదర్శిగా కె.గంగన్న సహాయ కార్యదర్శులుగా సి. హెచ్.రాకేష్ , బి.రాజ్ కుమార్, అనిల్, కోశాధికారి గా వి.పుష్ప లత ఎన్నికయ్యారు. సమావేశం లో విజయ్ కుమార్, సంధ్య , ఆఫ్రీన్ , రోష్నీ ప్రియ, ప్రణీత , అభిలాష్ , శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో కమ్యూనిటీ కాంటాక్ట్

**ఉదయం 5 గంటల నుండి ప్రా రంభం**

**36 బైక్‌లు, 6 ఆటోలు, 2 ట్రాక్ట ర్లు స్వాధీనం**



**ఇచ్చోడ, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఎస్ పి అఖి ల్ మహాజన్ ఆదేశాల మేరకు, ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజ ల్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసు లు గుండాల గ్రామంలో కమ్యూ నిటీ కాంటాక్ట్ ఆపరేషన్ నిర్వ హించారు.ఈ ఆపరేషన్‌లో గుండాల గ్రామ పరిధిలో మొ త్తం 36 బైక్‌లు, 6 ఆటోలు, 2 ట్రాక్టర్లు తగిన రిజిస్ట్రేషన్ ప త్రాలు లేకుండా ఉన్నాయని గుర్తించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్ పి కాజల్ సింగ్ మాట్లాడుతూ గుండాల గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. పోలీసు లు ఎల్లప్పుడూ ప్రజల శ్రేయ స్సుకోసమే కృషి చేస్తారని అ న్నారు.యువత ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కా కూడ దని, మద్యం సేవించి వాహనా లు నడపరాదని అన్నారు. సైబ ర్ క్రైమ్ గురించి ప్రజలకు వివ రించారు. సైబర్ నేరం జరిగిన 24 గంటల లోపులో 1930 నంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే, అటువంటి నేరాలను ని వా రించవచ్చని చెప్పారు. మా దకద్రవ్యాలు (గంజాయి, డ్రగ్స్) వంటి వాటికి అలవాటు పడ కూడదని ప్రజలకు సూచించా రు. గుండాల గ్రామ ప్రజలు త ప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ తీ సు కోవలసిందని చెప్పడం జరి గింది. సెకండ్‌హ్యాండ్ బైక్‌లు (అన్ని పాత వాహనాలు) కొను గోలు చేసేటప్పుడు సమస్యలు ఎదురకూడదనే ఉద్దేశ్యంతో, సె కండ్‌హ్యాండ్ బైక్ కొనుకున్న వెంటనే మీ పేరును గ్రహణ/రి జి స్ట్రేషన్‌లో నమోదు చేసు కో వాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో ఇచ్చోడ సిఐ బం డారి రాజు, ఇచ్చోడ ఎస్ ఐ వి.పురుషోత్తం,గుడిహత్నూర్ ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్, నేరడి గొండ ఎస్ ఐ ఇమ్రాన్, సిరికొం డ ఎస్ ఐ పూజ, ఇచ్చోడ సర్కి ల్ పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



# వర్షం నీరు నిల్వఉంచకుండా చూడాలి.

**బజార్ హత్నూర్, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండలం లోని గులాబ్ తండా గ్రామం లో బుధవారం రోజు ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాసబ్ యూనిట్ అధికారి పవార్ రవీందర్ మా ట్లాడారు. మొంథాతుపాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తూ పరిసరాలు నీళ్లతో నిండి దోమలు, ఈగలు అభివృద్ధి చెంది రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు.జ్వరాలు,ఇతర సీజనల్ రోగాలబారిన పడకుండా జాగ్రత్తలు పాటించండని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సూర్య ప్రకాష్,ఆరోగ్య సహాయకులు రమేష్, సుదీర్ కుమార్, అదీభ, మంజుల నీశ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ లో చిరుత కలకలం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 29 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో చిరుత సంచారం కలకలం రేపింది స్థానిక కంటి ఆసుపత్రి సమీపంలో ఈరోజు తెల్లవారుజామున చిరుత పులి జాతీయ రహదారి పైకి ఒక్కసారిగా రావడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. స్థానికంగా ఉన్న జలాల్ సాబ్ చెరువు సమీపంలో చిరుత సంచరించినట్లు స్థానికులు తెలిపారు. దీనితో పంట పొలాల్లోకి వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు .విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు పరిసర ప్రాంతాల్లో చిరుతకు సంబంధించిన గుర్తులను సేకరించారు.


# వరద ప్రభావిత ప్రజలకు నిత్యావసర కిట్లు అందజేసిన నెస్లే సంస్థ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 29 ,( ప్రజాజ్యోతి ) :** భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు సాయంగా నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను నెస్లే సంస్థ తరఫున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అందజేశారు. జిల్లాలో వరదల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సాయం అందించాలనే ఉద్దేశంతో నెస్లే సంస్థ మొత్తం 600 నిత్యావసర సరుకుల కిట్లను అందజేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కిట్లు ప్రభావిత కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కలెక్టర్ అన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన నెస్లే సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నెస్లే సంస్థ మేనేజర్ వసీం అహ్మద్, బోస్కో నెట్ ప్రతినిధి సత్యనారాయణ, ధపాస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## పలు వివాహ మహోత్సవ కార్యక్రమాలకు హాజరైన డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**లక్ష్మణ చాంద అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బుధవారం రోజున జిల్లా కేంద్రం లో పలు వివాహ మహోత్సవ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా కేంద్రంలోని సాగర్ కన్వెన్షన్ హాల్లో లక్ష్మణ చాంద గ్రామ నివాసి అయిన అల్లు మోహన్ రెడ్డి డిస్ట్రిక్ ఫార్మసీ ఆఫీసర్ హెల్త్ డిపార్ట్మెంట్, మరియు శ్రీ రాజరాజేశ్వర గార్డెన్ యజమాని కుమారుడు అక్షయ్ కుమార్ రెడ్డి, మృదులాల, వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దివ్య నగర్ లో గల దివ్య గార్డెన్స్ లో జరిగిన బెజ్జారం ప్రదీప్ కుమార్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి వివాహ



శుభాకాంక్షలు తెలిపారు. శ్రీహరి రావు వెంట నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ్రు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, నాయకులు ప్రతాప్ రెడ్డి, నరేష్ రెడ్డి,పూదరి అరవింద్, గాజుల రవికుమార్, గడ్డంటి ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## పి. ఎ. సి. ఎస్. కేంద్రాలు రైతు ల కోసం బాధ్యత యుతంగా పనిచేయాలి

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు జరిగితే సహించేది లేదు
- అధికారులు, నాయకులు బాధ్యతాయుతంగా పని చేయాలి
- సోయా కొనుగోలు కేంద్రాల ప్రా రంభోత్సవంలో ఎమ్మెల్యే ప వార్ రామరావ్ పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):** రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. బుధవారం భైంసా మార్కె ట్ యార్డ్ లో ప్రభుత్వ సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారం భించిన సందర్భంగా అయన మాట్లాడారు. వర్షాల కారణం గా కొనుగోలు కేంద్రాల ఏర్పా టు లో జాప్యం జరిగిందని, రై తులకు ఇబ్బందులు కలుగ కుండా కుభీర్ మండలం లో మూడు కేంద్రాలు, ప్రతి మండ లం లో రెండు చొప్పున కేంద్రా లు ప్రారంభిస్తామన్నారు. ప్రభు త్వం సోయా క్వింటాలుకు 5328 రూపాయల ధర ఇవ్వ డం జరుగుతుందన్నారు. మ హిళలు అర్థికాభివృద్ధి సాధిం చాలన్న ఉద్దేశంతో స్వయం స హాయక సంఘాలకు వరి కొను గోలు కేంద్రాల బాధ్యత అప్ప చెప్పడం జరిగిందన్నారు. పి. ఎ. సి. ఎస్. కేంద్రాలు రైతుల కోసం బాధ్యత యుతంగా ప నిచేయాలని సూచించారు. రై తుల కోసం పని చేసే సంఘాల కు కమిషన్ లు ముఖ్యం కాద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎ



రాష్ట్రములో లేని విధంగా జొన్న, శనగ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నా రు. ప్రజాప్రతినిధులు నిరంత రం రైతుల శ్రేయస్సు కై పాటు పడాలని లాభల కోసమైతే స్వంత వ్యాపారం చేసుకోవాల ని సూచించారు. జొన్న, శనగ కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని అధికారులు బాధ్యతా యు తంగా పని చేయాలని, లేని ప క్షంలో చర్యలు తప్పవని హెచ్చ రించారు. మార్కెట్ కమిటీ చై ర్మన్ ఆనంద్ రావ్ పటేల్ పని తీరును ఎమ్మెల్యే అభినందిం చారు., రైతుల పక్షాన ధన్యవా దములు తెలిపారు. ఈ కార్య క్రమం లో సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్, తహసీల్దార్ లు. పాక్స్ చైర్మన్ లు ఆత్మ చై ర్మన్ లు, డైరెక్టర్ లు నాయకు లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే దారిలో సీసీ రోడ్డు వేయించండి మహా ప్రభో!

**బజార్ హత్నూర్, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి ):** బజార్ హత్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళేటప్పుడు ఉన్న రోడ్డు గుంతలు, గుంతలు గా ఏర్పడింది. కొద్దిపాటి వర్షాలు పడితే చాలు నీరు గుంతల్లో నిండి ఆసుపత్రికి వచ్చేవారుపలు ఇబ్బందులకు గురి అవుతున్నారు.100 మీటర్ల దూరం ఒక సీసీ రోడ్డును మంజూరు ఇప్పించి వేయించండి మహాప్రభో!అని స్థానికులు కోరుతున్నారు. స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు తాత్కాలికముగా ఈ రోడ్డులో మొరం రోడ్డు, ఎర్ర మొరం వేయించారు. కానీ,ఈ సమస్య ఇంతటితో తీరలేదు. పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం మాదిరిగా ఉండిపోయింది.గతంలోఈ ఆసుపత్రిని సందర్శించిన పెద్దలు నాయకులు,కేంద్ర, రాష్ట్ర మంత్రులు బజార్హత్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఉన్నతీకరించి, ఇక్కడకు వైద్యం నిమిత్తం వచ్చే రోగుల అవసరం రీత్యా 30 పడకల ఆసుపత్రిగా మారుస్తామని హామీల మీద హామీలు గతంలో గుమ్మరించారు. ఆ హామీలన్నీ అమలుకు నోచుకోకబుట్ట దాఖలాలు అయ్యాయి.ఆ హామీల మాట దేవుడెరుగు. ప్రస్తుతం వైద్యం చేయించుకొనుటకు ఆసుపత్రి వరకు మనుషులను, రోగులను మోసుకొని వచ్చే ఆటోలు, బైక్లు సక్రమంగా రావడానికి కొంచెం కష్టంగానే ఉంది. ఇక్కడ సీసీరోడ్డు వేయిస్తే బాగుంటుంది అని పలువురు



మండల ప్రజలు అధికారులని, నాయకులని వేడుకొను చున్నారు.ఆర్-బి రోడ్డు నుంచి ఆసుపత్రి ముఖ ద్వారం వరకు కేవలం 100 మీటర్లు దూరం మాత్రమే ఉంటుంది. నాయకులు, అధికారులు దృష్టి పెడితే సాధ్యం కానిది ఉండద నిపిస్తోంది. ఇకనైనాసీసీ రోడ్డు మంజూరికి కృషి చేయాలనీ స్థానికులు అర్థిస్తున్నారు.



## దళితుల భూముల్ని రక్షించాలని తహిసిల్దార్ కి వినతి పత్రం అందజేత

**సోన్, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని పాక్ పట్ల గ్రామంలో దళితుల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించిన గ్రామ విడీసీ సభ్యులపై చర్యలు తీసుకొని దళితుల భూమిని తిరిగి వారికి అప్పగించాలని కోరుతూ బుధవారం రోజు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో సోన్ ఎమ్మార్వో నీ కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ పాక్పట్ల గ్రామంలోని బోర ముత్యం, బోర చిన్న గంగన్న, బోర నడిపి నర్సయ్య కి చెందిన భూమిలో బుధవారం రోజు ఉదయం ఏడు గంటల సమయంలో వీడీసీ సభ్యులు అందరూ వచ్చి దౌర్జన్యంగా వారి అనుమతి లేకుండా వారి పట్టా భూములలో మట్టి రోడ్డును వేశారని వెంటనే ఎమ్మార్వో స్పందించి వారి భూమిలో వేసిన రోడ్డును తొలగించి దళితులను రక్షించాలని వారి భూములను పరిరక్షించాలని అన్నారు. జిల్లా నాయకులు బక్కూరి రవీందర్, సుధీర్, రమేష్, బోర ముత్యం, బోర చిన్న గంగన్న, బోర నడిపి నర్సయ్య, బోర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పీ ఎం శ్రీ పాఠశాలలకు క్రీడా పరికరాలు

- ఒక్కో పాఠశాలకు 50 వేల క్రీడా వస్తువులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 29 ,( ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పి ఎం శ్రీ పాఠశాలలకు 59 వేల విలువగల క్రీడా పరికరాలు అందజేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు .జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు . విద్యార్థులకు క్రీడల్లో ఆసక్తిని కలిపించి ఆయా ఆటల్లో మెళుకవలు నేర్పించాలని కోరారు.ప్రతిభ గల క్రీడాకారులు గా తయారయ్యేలా తర్ఫీదునివ్వాలని సూచించారు .ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త లింబాద్రి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులున్నారు.



# బేల వైన్స్ షాపులో జరిగిన చోరీని ఛేదించిన పోలీసులు





పోలీసుల అదుపులో నిందితులు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా బేల మండ ల కేంద్రంలోని ఒక వైన్స్ షాపు లో ఇటీవల జరిగిన చోరీ కేసు ను పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. పోలీసులు చాక చ క్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు. గత 27/ 28 న రాత్రి, బెల గ్రామంలోని కనకదుర్గా వైన్స్ షాప్ లో జరి గిన రాత్రి దొంగతనంలో ప్రధాన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బేల మండ ల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ కి చెందిన పూ సం నారాయణ, సిందే అజయ్ టేకం జాషువా అనే ముగ్గురు నిందితులు గత 27 న రాత్రి సుమారు 01:30 గంటలకు కనక దుర్గా వైన్ షాప్ వెనుక గోడకు స్కూల్ నుండి తీసుకు వచ్చిన ఇనుప నిచ్చెనను పెట్టి వెంటీలేటర్ వద్ద కు ఎక్కి రా యితో వెంటీలేటర్ ను పగుల గొట్టి లోపల ప్రవేశించి, రూపాయలు 13400/- విలువ గల లిక్కర్ బాటిల్స్, రూపాయలు 41930/- దొంగతనం చేసినా రు. పోలీసులు సంఘటన స్థ లానికి వెళ్లి సీసీటీవీ ఫుటేజీ ప రిశీలించి, సాక్షులను విచారిం చి 29 న (బుధవారం) లిక్కర్ బాటిల్లతో పారిపోతున్న నింది తులను అరెస్ట్ చేసి వారి నుం డి చోరీ చేసిన వస్తువులు స్వా ధీనం చేసుకున్నారు. రూపా యలు 10320/- విలువ గల లిక్కర్ బాటిల్స్, రూపాయలు 38630/-, హీరో ఫేషన్ ప్రో మో టార్ సైకిల్, రెండు మొబైల్ ఫో న్ లు స్వాధీనం చేసుకున్నారు. అంతర్గత విచారణలో నింది తులు తమ కలసి ప్రణాళికా బ ద్ధంగా ఈ దొంగతనాన్ని చేశా రు. అని, దొంగతనంలో పొంది న నగదును వ్యక్తిగత వినోదా లకు ఉపయోగించడానికి స్వీకరించారు. బేలా సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. ప్రవీణ్ సిబ్బంది నిందితు లను అదుపులోకి తీసుకొని చో రీ చేసిన వస్తువులను స్వాధీ నం చేసుకున్నారు. ఈ విలేకరు ల సమావేశంలో జైనథ్ సిఐ శ్రావన్ కుమార్, బేల ఎస్ ఐ ఎల్. ప్రవీణ్ లు పాల్గొన్నారు. నిందితులపై యు/ఎస్ 331 (4), 305 బి ఎన్ ఎస్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# పేద గిరిజన విద్యార్థుకి 25 వే లరూపాయల ఆర్థిక సహాయం చెక్కు అందజేత

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):** ఉట్నూర్ మండలంలోని గిరిజ న విద్యార్థి కి 25000 రూపా యల ఆర్థిక సహాయం చెక్కు అంద చేయడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గు ప్తా అన్నారు. బుధవారం ప్రా జెక్టు అధికారి ఛాంబర్ లో ఉ న్నత విద్య కోర్సులలో అత్యు న్నత ప్రతిభ కనబరిచిన గిరిజ న విద్యార్థి ఉట్నూర్ మండలం శ్యామ్ నాయక్ తండ గ్రామా నికి చెందిన రాథోడ్ దీపిక్ కు ప్రోత్సాహకంగా చెక్కును అం దించారు. ఈ సందర్భంగా ప్రా జెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ గిరిజన విద్యా ర్థులు ఉన్నత విద్యలో తమ ప్ర తిభ కనబరిచి ఆదర్శంగా నిలవాలని సూచించారు, ఎమ్ బి బి ఎస్ చదవు కొరకు వారి త ల్లిదండ్రుల సమక్షంలో పై చదు వుల నిమిత్తం చెక్కును గిరిజ న విద్యార్థికి అందించడం జరి గిందని తెలిపారు.



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాల ను ఎంచుకొని పట్టుదల తో సా ధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అ ధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి బావమరిది కుటుంబ సభ్యులను పరామ ర్శించిన ఆత్రం సుగుణక్క



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి బావమరిది కుటుంబ స భ్యులను టీపీసీసీ ఉపాధ్యక్షు రాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క, కి సాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం కంది శ్రీనివాస రెడ్డి బావమరిది గడ్డం అఖిల్ రెడ్డి గుండె పోటు తో మృతిచెందడంతో సుగుణ క్క బుధవారం బేల మండలం సిర్సన్న గ్రామంలోని అఖిల్ రె డ్డి నివాసాన్ని సందర్శించారు. అఖిల్ చిత్ర పటం వద్ద పు ష్పాంజలి ఘటించి సంతాపం ప్రకటించారు. చిన్నవయసులో గుండె పోటుతో మృతి చెంద డం చాలా బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులను పరామ ర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. సుగుణక్క తో పాటు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ నా యకురాలు అల్లూరి వేణి, మావల మండల అధ్యక్షుడు చం ద్రశేఖర్, సీనియర్ నాయకుడు నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సు నీల్ జాదవ్, కనక వెంకటేష్, నారాయణ్ షిండే, సంతోష్, స్థానిక నాయకులున్నారు.





# రైతువేదిక భవనంలో యుడైస్ పై అవగాహన సదస్సు

**సారంగాపూర్, అక్టోబర్, 29 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో ని రైతు వేదికలో యుడైస్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా పాఠశాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని మండల విద్యాధికారి మహేందర్ తెలిపారు. పాఠశాల విద్యార్థుల వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని నూతన విద్యావిధానం లో విద్యార్థి వివరాలు అంతర్జాలం లో పొందుపరచలని అలాగే ఉపాధ్యాయుల వివరాలను కుడా నమోదు చేయాలని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే పాఠశాల ప్రధానోపాధ్యాయులుపైన, యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చేనిలో వ్యవసాయపని ముగించుకొని గట్టుకు వచ్చే సరికి బైక్ మాయం.



**బజార్ హత్నూర్, అక్టోబర్, 28(ప్రజా జ్యోతి):** నిత్యం వ్యవసాయ పనులలోనిమగ్నం అయ్యే రైతు ఎప్పటిలాగే ఆయన చేనుకు తన బైక్ మీద వెళ్లి చేనుకు దగ్గరగా రోడ్డు పక్కన పెట్టి వ్యవసాయపని ముగించుకొని చేని గట్టు వద్దకు వచ్చే సరికి ఆయన బైక్ మాయం అయినది. ఈ సంఘటన బుధవారం రోజు ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని దేగామ గ్రామానికి చెందిన పాముల గంగాధర్ అనే రైతు ఆయన స్ప్లెండర్ ప్రో నెంబర్:%యూా1జుఖీ%5637 బైకును బజార్హత్నూర్ నుంచి ఇచ్చోడ పోయే రోడ్డు మార్గంలో దేగామ బస్ స్టాప్ ఉంటుంది. ఆ స్టాప్ కొద్దిగా దూరం రోడ్డుకు అనుకొని రైతు చేను ఉంది. అక్కడ బైక్ పెట్టి చేనులో పని ముగించుకొని వచ్చి చూసేసరికి బైక్ మాయం అయ్యింది. బైక్ కనిపించ లేదని, ఆయన బైక్ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఎట్టుకెల్లినట్లు బావించి, బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చారు. పై నెంబర్ గల బైక్ ఆచూకీ తెలిసినచో ఈ ఫోన్ నెంబర్ల 6302943431.9440721025 కు తెలపాలని ఆయన కోరారు.

# రాష్ట్ర పదాధికారుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 29 ,( ప్రజాజ్యోతి ):** నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర పార్టీ పదాధికారుల సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మరియు రాష్ట్ర నాయకులతో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, విస్తరణ, రాబోయే ఎన్నికల వ్యూహంపై జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విస్తృత ప్రచారం జరిపి విజయాన్ని సాధించాలని చర్చించడం జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు చేర్చాలని, గత బీఆర్ఎస్ అవినీతి పాలనను మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు హామీలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించడం జరిగింది.